విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫొన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/
ములుగు | సంపుటి : 02 | సంచిక : 125 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 12 జులై 2023 | పేజీలు : 08 | వెల ₹ 5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## రాష్ట్రంలో రెండో నగరంగా కరీంనగర్

మంత్రి గంగుల కమలాకర్



2లో

## లాయర్ వామన్‌రావు దంపతుల హత్య కేసులో

ఇద్దరు నిందితులకు బెయిల్



2లో

## రాష్ట్రంలో మరో మూడు రోజులు

కురువనున్న వర్షాలు




- తానా సభలో చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఆగ్రహం
- రేవంత్ నిర్ణయాలు ఫైనల్ కావంటూ కామెంట్
- సీతక్క సిఎం అంటూ చేసిన వ్యాఖ్యలపైనా గుస్సా
- 24 గంటల విద్యుత్‌పై రేవంత్ అవకాకులు
- కాంగ్రెస్ పార్టీ నైజం బయటపడిందన్న బీఆర్ఎస్
- రేవంత్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ మంత్రులు
- జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపు

# ఉచిత కరెంట్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం



ఉచిత కరెంట్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. అటు కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ఇటు అధికార బిఆర్ఎస్ దీనిని తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ నైజం బయటపడిందంటూ విమర్శల దాడికి దిగింది. రేవంత్ తీరుపై కాంగ్రెస్ పెద్దలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇలాంటి ప్రకటనలు చేసేందుకు రేవంత్ ఎవరని కాంగ్రెస్ సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీ కాదు..జాతీయ పార్టీ.. ఏవైనా నిర్ణయాలు తీసుకోవా లంటే.. మా జాతీయ నాయకత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆ అధికారం రేవంత్ రెడ్డికి లేదని సీనియర్లు తేల్చిచెప్పారు. తానా సభలో ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్ మాట్లాడింది తప్పే అని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. తాను, రేవంత్ కేవలం కో ఆర్డినేటర్స్ మాత్రమే అని తెలిపారు. రేవంత్ రెడ్డి ఏది చెబితే అది ఫైనల్ అవుతుందా? అంటూ కోమటిరెడ్డి ప్రశ్నించారు. కోమటిరెడ్డితో పాటు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను పలువురు నేతలు తప్పుబట్టారు. రైతులపై టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తానా సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వివరణ ఇచ్చారు. 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇచ్చి తీరుతామని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పెడుతామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చెప్పింది ఏదీ ఫైనల్ కాదని, ఎంఎల్ఏ సీతక్కను సిఎం చేస్తానన్న వ్యాఖ్యలు సరికావని మండిపడ్డారు.

- తీన్మార్ న్యూస్, హైదరాబాద్

వివరాలు 2లో..



## మసాజ్ ముసుగులో నగరంలో వ్యభిచారం

### స్పా సెంటర్‌లో పోలీసుల దాడులు




**హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్):** బంజారాహిల్స్‌లోని స్పా సెంటర్‌పై పోలీసులు దాడి చేసి నిర్వాహకులను అరెస్టు చేశారు. బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12లో ఉన్న స్పా సెంటర్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు దాడి చేశారు. కేంద్రం నడుపుతున్న వ్యక్తితో పాటు నలుగురు విటులను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరంతా హైదరాబాద్‌లోని ప్రముఖుల కుమారులేనని సమాచారం. సహ ఆర్గనైజర్ సయ్యద్ బిల్లాల్‌తో పాటు ఫహద్, హసీదుద్దీన్, మహ్మద్ ఇమ్రానంద్, కమల్ కిషోర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి ఐదుగురు యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. అధికారులు వారిని రెస్క్యూ హోంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదే క్రమంలో మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 లో ఉన్న మహి ఆయుర్వేదిక్ బ్యూటీ స్పా సెలూన్‌పై కుడా ఈ రోజు ఉదయం పోలీసులు దాడి చేశారు. సునీల్ కుమార్ అనే వ్యక్తి వ్యభిచార గృహం నడుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులకు అందిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించగా అక్కడ క్రాస్ మసాజ్ పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. క్రాస్ మసాజ్ పేరుతో వివిధ ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆర్గనైజర్ సునీల్ కుమార్ తో పాటు సబ్ ఆర్గనైజర్ గా పనిచేస్తున్న ఫర్జానా బేగంపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# సీతక్కను సీఎంగా చేయవచ్చు..



2లో..

- ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో తొలి మహిళా సీఎం
- గిరిజన, మాజీ మావోయిస్టుగా రికార్డు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



## వరదల్లో చిక్కుకున్న ఉస్మానియా డాక్టర్లు

**హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్):** ఉస్మానియా డాక్టర్లు హిమాచల్ వరదల్లో చిక్కుకున్నారు. హిమాచల్ ప్రదేశ్ మనాలిలో హైదరాబాద్ నగరానికి చెందిన ముగ్గురు డాక్టర్లు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ముగ్గురు డాక్టర్ల ఫోన్స్ స్విచ్చాఫ్ అయినట్లు సమాచారం. డాక్టర్ల పరిస్థితిపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ల ఆచూకీ కోసం తెలంగాణ డాక్టర్ల సంఘం ఢిల్లీ రెసిడెంట్ కార్యాలయాన్ని సంప్రదించింది. హిమాచల్ వరదల్లో చిక్కుకున్న డాక్టర్ల వివరాలు డాక్టర్ బానోత్ కమల్ లాల్, డాక్టర్ రోహిత్ సూరి, డాక్టర్ శ్రీనివాస్ వరదల్లో చిక్కుక్కున్నారు.



2లో..

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో మావోయిస్టుల డంప్ స్వాధీనం




2లో..

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇన్ స్పెక్టర్స్, సబ్ ఇన్ స్పెక్టర్ల బదిలీలు

# రేవంత్ కరెంట్ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

- తానా సభలో చేసిన వ్యాఖ్యలపై కోమటిరెడ్డి ఆగ్రహం
- రేవంత్ నిర్ణయాలు ఫైనల్ కావంటూ కామెంట్
- సీతక్క సిఎం అంటూ చేసిన వ్యాఖ్యలపైనా గుస్సా
- 24 గంటల విద్యుత్‌పై రేవంత్ అవకాకులు
- కాంగ్రెస్ పార్టీ నైజం బయటపడిందన్న బీఆర్ఎస్
- రైతు వ్యతిరేక విధానాలు చాటుకున్న రేవంత్
- రేంవత్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ మంత్రులు
- జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపు



ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానం నిర్ణయిస్తుందని, రేవంత్ ఎందుకింత గందరగోళంగా మాట్లాడుతున్నారో? అర్థం కావడం లేదన్నారు. రేవంత్‌పై టిడిపి ఎంఎల్ఎ, నటుడు బాలకృష్ణ ప్రభావం పడిందా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల పార్టీ అని చెప్పుకొచ్చారు. రేవంత్ తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాలని కోమటి రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ ఏ సందర్భంలో అలా అన్నారో తనకు తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 8 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రేంవత్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ మంత్రులు

తానా సభలో కరెంట్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపడింది. ఇది కేవలం ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసే ఎత్తుగడ మాత్రమేనని విమర్శించింది. రేంవత్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ విధానంగానే చూస్తామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మలు దహనం చేయాలని సూచించింది. ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. విద్యుత్ ఇవ్వకుండా గతంలో రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయట పెట్టుకుందని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తెలంగాణ రైతాంగం, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సరిపడా సాగునీరు, ఉచిత విద్యుత్, పంటపెట్టుబడి వంటి పథకాల అమలుతో తెలంగాణ రైతాంగం ఇప్పుడిప్పుడే కోలుకుం టున్నదని విద్యుత్ శాఖమంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. గతంలో వ్యవసాయం దండుగ అని చంద్రబాబు అన్నాడని, ఆయన వారసత్వాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ నేతలు శత్రువులని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### కాంగ్రెస్ పార్టీ నైజం బయటపడిందన్న బీఆర్ఎస్

హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ఉన్న శాసనసభాపక్ష కార్యాలయంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు వెళ్లిపోయినా ఆయన నీడలు, జాడలు తెలంగాణలో మిగిలే ఉన్నాయని రేవంత్ వ్యాఖ్యలతో తేలిపోయిందన్నారు. 2004 పరిస్థితులను 20 ఏండ్ల తర్వాత గుర్తుకు తెచ్చుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని చెప్పారు. రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్‌పై మాట్లాడిన మాటలు రైతులపై పిడుగుపాటు లాంటివేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతాంగానికి అన్ని బాధల నుంచి శాశ్వత విముక్తి లభిస్తున్న తరుణంలో రేవంత్ రూపంలో కొత్త భాదవచ్చిపడిందన్నారు. కాంగ్రెస్ నిజ స్వరూపం ఏమిటో ఆయన వ్యాఖ్యలతో బయట పడిందని చెప్పారు. గతంలో ఆ పార్టీ రైతులకు ఏడు గంటల కూడా కరెంటు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. అసలు పీసీసీ చీఫ్‌కు వ్యవసాయంపై అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఎకరా పారాలంటే గంట విద్యుత్ చాలట అని ఎద్దేవాచేశారు. ఇక కాంగ్రెస్ జెండా పట్టుకున్న రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. రైతులంటే కాంగ్రెస్‌కు ఇంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్టుబడి దారులకు 24 గంటల కరెంట్ ఉండాలి.. రైతులకు ఎందుకు ఉండకూడదని నిలదీశారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు పాము, తేలు కాట్లే గతన్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదని, ఆయన పీసీసీ అధ్యక్షుడిగా మాట్లాడారు కాబట్టి కాంగ్రెస్ తప్పించుకునే అవకాశం లేదని మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పారు. మూడు గంటల ఉచిత కరెంటు సరిపోతుందని అవగాహన లేనివాళ్లే మాట్లాడతారన్నారు. కాంగ్రెస్ తీరుపై రేపు రైతులతోపాటు బీఆర్ఎస్ శ్రేణులు ఉద్యమిస్తాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీది రద్దుల బతుకని.. ఉచిత విద్యుత్‌ను రద్దుచేస్తామని రేవంత్ అంటే, యాదాద్రి ప్లాంటును క్యాన్సల్ చేస్తామని ఎంపీ కోమటి రెడ్డి అంటున్నాడని విమర్శించారు.

### రైతు వ్యతిరేక విధానాలు చాటుకున్న రేవంత్

వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ సరఫరాపై టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల ను అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతుల ఆర్థిక పురోభివృద్ధి నచ్చని రేవంత్ రెడ్డికి ఎంత కండ్ల మంట ఉందో అర్థమవుతుందన్నారు. సిఎం కెసిఆర్ రైతులకు కొండంత అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టగొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ , టిడిపి పాలనలో కరెంట్ లేక రైతులు అరిగోస పడ్డారని, స్వరాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు, నాణ్యమైన నిరంతర కరెంట్ సరఫరాతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులను మళ్ళీ చీకట్లోకి నెట్టేసే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని ఇంద్రకరణ్ రెడ్డి హెచ్చరించారు. మొదటి నుంచి కాంగ్రెస్ కు రైతులంటే చిన్నచూపని, మొన్న ధరణి వద్దన్నారని, ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ? కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ అని అర్థమవుతుందని వ్యాఖ్యనించారు. ఇప్పుడు ధరణి వద్దని, వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అన్న రేవంత్ రెడ్డి రేపు రైతుబంధు, రైతు బీమా కూడా వద్దంటారని ధ్వజమెత్తారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బంగాళఖాతంలో కలపాలని తెలంగాణ రైతాంగానికి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం నిరసనలు చేపట్టాలని మంత్రి అల్లోల పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా ఇవాళ, రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతాంగం, ప్రజలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

### జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసనలకు పిలుపు

రేవంత్ రెడ్డిపై రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీ ప్రకాష్ నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డివి అజ్ఞానపు మాటలు అని ధ్వజమెత్తారు. అమెరికా పర్యటన సందర్భంగా ఉచితాల గురించి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ధరణి ఎత్తేస్తామని కొద్ది రోజుల క్రితం అన్నాడు.. దాంతో రాష్ట్ర రైతులు అందరూ ఆందోళన వ్యక్తం చేశారు. మళ్ళీ ఇప్పుడు అజ్ఞానంతో రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందన్నాడు. కానీ 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో దేశానికి అన్నం పెట్టే రాష్టంగా తెలంగాణ రైతులు ఎదిగారని ప్రకాశ్ తెలిపారు. రేపు రానున్న రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు బంధును కూడా వద్దంటాడు ఈ రేవంత్ అని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని వీ ప్రకాశ్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో రెండో నగరంగా కరీంనగర్ : మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, జులై 11 (తీన్మార్ న్యూస్):** కరీంనగర్ అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ లోని 18వ డివిజన్ లోని రేకుర్తి వెంకటేశ్వర కాలనీలో మంగళవారం రూ.1.90 కోట్ల పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రికి డివిజన్ వాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కరీంనగర్ ను రాష్ట్రంలో రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగర పాలక సంస్థలో విలీనమైన డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తుందని వెల్లడించారు. రేకుర్తి గ్రామ పంచాయితీగా ఉన్నప్పుడు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రేకుర్తి 18, 19 డివిజన్ల అభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయించామని తెలిపారు. పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ప్రారంభించిన పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కరీంనగర్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుధగుని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్ కార్పొరేటర్లు, వి.రాజేందర్ రావు, భూమాగౌడ్, జంగిలి సాగర్, దీండిగాల మహేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, తుల బాలయ్య, బీఆర్ఎస నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీద్, నరేష్ డివిజన్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఇద్దరు నిందితులకు బెయిల్



**హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్):** తెలంగాణకు చెందిన న్యాయవాద దంపతులు గట్టు వామన రావు, పీవీ నాగమణిల హత్య కేసులో ఇవాళ కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసుపై ఇవాళ సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులు ఏ-3 ఉదారి లక్ష్మణ్ ఏ-5 అక్కపాక కుమార్‌లకు అత్యున్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్లపై జస్టిస్ బోపన్న, జస్టిస్ సుందరేష్ ధర్మాసనం విచారణ చేపట్టగా తుది ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు నిందితుల తరపు లాయర్లు తెలిపారు. స్థానిక కోర్టులో విచారణ జరుగుతున్నట్లు వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం ట్రయల్ కోర్టు నిబంధనల మేరకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చింది. 2021 ఫిబ్రవరి 17న గట్టు వామనరావు దంపతులు మంథని నుంచి హైదరాబాద్‌కు కారులో బయలుదేరి వస్తుండగా కల్వచర్ల వద్దకు చేరుకోగానే వారిని దుండగులు అడ్డుకున్నారు. దాదాపుగా 20 నుంచి 30 నిముషాలపాటు ట్రాఫిక్‌ను నిలిపివేసి ప్రజల మధ్యే దారుణంగా నరికి చంపిన విషయం పెద్దపెల్లి జిల్లాలో సంచలనం సృష్టించింది.

## ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో మావోయిస్టుల డంప్ ను స్వాధీనం

**తెలంగాణ బ్యూరో, జులై 11 (తీన్మార్ న్యూస్):** ఏఓబిలోని గంపకొండఅటవీ ప్రాంతంలో మావోయిస్టు దాచి ఉంచిన డంపును మంగళవారం గుర్తించిన పోలీసులు మావోయిస్టుల కోసం కలిమెలా పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడిగట్ట పంచాయతీ మరిగట్ట వద్ద గాలింపులు నిర్వహించిన బిఎస్ఎఫ్ పోలీసులు భారీ డంపు స్వాధీనం చేసుకున్నారు. ఈ డంపులో ఎలక్ట్రిక్ డిటోనేటర్లు 25, సేఫ్టీ ఫ్యూజ్ నాలుగు బండిల్స్, 108 జిలేటెన్ స్టిక్స్, 20 హ్యాండ్ గ్రైనేడ్లు ఉన్నాయి. మావోయిస్టుల సింథటిక్ బెల్టు 20, మావోయిస్టుల ర్యాంక్ ని సూచించే నక్షత్రాలు తొమ్మిది జతలు, విజిల్స్ 9 జతలు, కాస్ట్ ఐరన్ హ్యాండ్ ప్రస్ మిషన్ ఉన్నాయి.

## రాష్ట్రంలో మరో మూడు రోజులు కురువనున్న వర్షాలు



**హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో చాలాచోట్ల మంగళ బుధవారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు పడవచ్చని పేర్కొంది. ఉత్తర తమిళనాడు తీరంలోని నైరుతి బంగాళాఖాతంలో సోమవారం ఆవర్తనం ఏర్పడి సగటు సముద్ర మట్టం నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వద్ద కొనసాగుతున్నట్లు తెలిపింది. దిగువ స్థాయిలోని గాలులు పశ్చిమ దిశ నుంచి తెలంగాణ వైపు వీస్తున్నాయని వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం జిల్లా వేంసూరులో 56 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మేడ్చల్ జిల్లా కేశవరంలో 18.3, ఖమ్మం జిల్లా పంగిడిలో 11.5, సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వులో 11 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది.

# సీతక్కను సీఎంగా చేయవచ్చు..

- ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో తొలి మహిళా సిఎం
- గిరిజన, మాజీ మావోయిస్టుగా రికార్డు
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 11 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున సీతక్క అలియాస్ దాసరి అనసూయ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా.. తెలంగాణలో ఆ పదవిని చేపట్టబోయే తొలి మహిళగా తొలి, గిరిజన నాయకురాలిగా ఆమె నిలవనున్నారా.. ఇంకా చెప్పాలంటే, ఒకప్పుడు తుపాకీ పట్టిన మాజీ మావోయిస్టు రాజ్యాధికారాన్ని అంది పుచ్చుకుని చరిత్ర సృష్టిస్తారా.. అంటే.. సందర్భం వస్తే.. సీతక్కను ముఖ్యమంత్రిని చేయవచ్చు అంటూ ఆసక్తికర వ్యాఖ్య చేశారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ప్రస్తుతం ఆయన అమెరికా పర్యటనలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న తానా సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఎన్నారైలతో రేవంత్ సమావేశమయ్యారు. పలువురు ఎన్నారైలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా, తెలంగాణలో 18 శాతంగా ఉన్న ఎస్సీల నుంచి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను సీఎం అభ్యర్థిగా ఫోకస్ చేస్తున్నారు. మరి, 12 శాతంగా ఉన్న ఎస్టీల నుంచి సీతక్కను ఉప ముఖ్యమంత్రిగాఫోకస్ చేస్తారా అని సమావేశంలో ఓ ఎన్నారై ప్రశ్నించారు. దానికి రేవంత్ రెడ్డి స్పందిస్తూ మీరు కాంగ్రెస్ పార్టీ బిగ్ పిక్చర్ చూడట్లేదు. 53 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షునిగా పార్టీ చేసింది. దేశంలో నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే వాటిలో మూడుచోట్ల ముఖ్యమంత్రులు ఓబీసీలే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీల పక్షాన పార్టీ ఒక స్పష్టమైన విధానంతో ముందుకు పోతోంది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయాన్ని ఎన్నికలకు ముందు ప్రకటించడం కాంగ్రెస్ సంప్రదాయం కాదు. అయినా ఎన్నారైలు ఇచ్చిన సూచనపై పార్టీలో అంతర్గతంగా చర్చించుకుంటాం. మీరు సీతక్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారా.. అని అడిగారు కదా.. ఆ సందర్భం వస్తే సీతక్కను సీఎంగా కూడా చేయవచ్చు అని వ్యాఖ్యానించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ఒక పాలసీతో ముందుకు సాగుతోందన్నారు. భవిష్యత్తులో వారికి విస్తృత అవకాశాలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టు రాజధానిగా అమరావతి నిర్మాణానికి కాంగ్రెస్ చొరవ తీసుకుందని, ఆ రెండిటినీ పూర్తి చేయడం పార్టీ సిద్ధాంతమని తెలిపారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి తమకు సహకరించాలని ఎన్నారైలకు విజ్ఞప్తి చేశారు. తనను, కాంగ్రెస్ పార్టీని వేర్వేరుగా చూడడం సరికాదని, తెలంగాణలో కాంగ్రెస్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ అంటే కాంగ్రెస్ అని చెప్పారు.

## ప్రభుత్వ కాలేజీల్లో చేరికకు విద్యార్థుల విముఖత




**హైదరాబాద్, జూలై 11 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరడానికి విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. 2023-24కు సంబంధించిన ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా అనుకున్న విధంగా అడ్మిషన్లు జరగడం లేదు. ఏటా నమోదయ్యే అడ్మిషన్లతో పోలిస్తే ఈ సారి సగం మంది కూడా ప్రభుత్వ కాలేజీల్లో చేరలేదు. రాష్ట్రంలో 406 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉండగా, సుమారు లక్షకుపైగా సీట్లు ఉన్నాయి. సాధారణంగానైతే ఏటా 90వేలకు పైగా అడ్మిషన్లు నమోదవుతాయి. కానీ, ఈ ఏడాది ఇప్పటిదాకా 47వేల మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ కాలేజీల్లో చేరారు. ఏటా టెన్త్ ఫలితాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ కాలేజీల్లో పని చేసే లెక్చరర్లు విద్యార్థులను చేర్పించడానికి కృషి చేసేవారు. ముఖ్యంగా కాంట్రాక్టు లెక్చరర్లు ఈ విషయంలో చొరవ తీసుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చచెప్పి ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించేవారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటేనే తమ ఉద్యోగాలకు భద్రత ఉంటుందన్న ఉద్దేశంతో వారు ఆసక్తి చూపేవారు. ఉన్నతాధికారులు కూడా ఆ మేరకు ప్రోత్సహించే వారు. కానీ, ఇటీవల కాంట్రాక్టు లెక్చరర్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో అడ్మిషన్లపై వారు ఆసక్తి చూపలేదన్న వాదన వినిపిస్తోంది. దీనికితోడు ఇంటర్మీడియట్ బోర్డుకు రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం నవీన్‌మిత్తల్ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ ఆయనపై పని ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. దీంతో ఇంటర్‌బోర్డు పనితీరును పర్యవేక్షించే సమయం లభించడం లేదు. కొత్త అడ్మిషన్లు, విద్యా బోధన వంటి అంశాలపై ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సారి కూడా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం గమనార్హం. ఈ కారణాల వల్లే అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న చర్చ జరుగుతోంది.

## అన్నివర్గాలకు పెద్దపీట వేస్తున్న కెసిఆర్

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెల్లడి

**హైదరాబాద్, జూలై 11 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తు న్నారని మాజీ డిప్యూటి సిఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అభ్యున్నతి కోసం గతంలో ఏ ప్రభుత్వాలు అలోచించిన దాఖలాలు లేవన్నారు. అన్ని వృత్తుల వారిని ప్రోత్సహించడానికి గాను సీఎం కేసీఆర్ భారీ ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధి కోసం రూ. 180 కోట్లు, నాయీ బ్రాహ్మణులకు రూ. 37.80 కోట్లు, రజకుల అభివృద్ధి కోసం రూ. 30 కోట్లు.. ఇలా అన్ని కుల వృత్తులకు జీవం పోస్తున్నారని తెలిపారు. గతంలో బీసీ వ్యక్తిగత రుణాలకోసం యువకులు నానతంటాలు పడాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. బీసీలకు రుణాలు మంజూరు చేయనున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకులా ల్లో పేద విద్యార్థులకు అన్ని రకాల వసతులతో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. దీనిని తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. ప్రైవేట్ మోజులపడి డబ్బు వృధా చేసు కోవద్దని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి గురుకులాలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలు, బీసీలకు ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేశామని, ఇటీవల 119 బీసీ గురుకులాలను ప్రారంభించి వెనుకబడిన బీసీలను విద్యాపరంగా అభివృద్ధి చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో విద్యారంగంలో ఇంత పెద్ద ఎత్తున గురుకులాలు మంజూరు చేసి ప్రారంభించిన ఘనత లేదన్నారు. మానవ అభివృద్ధి సూచికల్లో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని అందుకే రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్యను అందించేందుకు మూడేళ్లుగా సుమారు ఐదు వందల గురుకులాలను ఏర్పాటు చేశామని చెప్పారు. వచ్చే ఏడాది మరిన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యాలయాలను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య హామీలో భాగంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇన్ స్పెక్టర్స్, సబ్ ఇన్ స్పెక్టర్ల బదిలీలు




**వరంగల్, జులై 11 (తీన్మార్ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో నలుగురు ఇన్ స్పెక్టర్లు, 17 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు బదిలీలు అయ్యారు. ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. నలుగురు ఇన్ స్పెక్టర్లు అయిన జె. వెంకటరత్నం వీఆర్ నుండి పరకాల కు, పి.కిషన్ పరకాల నుండి వి.ఆర్ కు, కె.రామకృష్ణ కాజీపేట్ ట్రాఫిక్ నుండి గీసుగోండ కు, ఎస్.రాజు గీసుగోండ నుండి వి.ఆర్ కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే సబ్ ఇన్ స్పెక్టర్లు డి. విజయ్ కుమార్ హసన్ పర్తి నుండి రాయపర్తికి, బి. రాజు రాయపర్తి నుండి మడికొండకు, డి. రాజు టాస్క్ ఫోర్స్ నుండి వి ఆర్ కు, బి.శ్రవణ్ కుమార్ స్టేషన్ ఘన్పూర్ నుండి కొడకండ్ల కు, ఎల్.కొమురెల్లి కొడకండ్ల నుండి ఇంటే జార్ గంజ్ కు, వి.నవీన్ కుమార్ దుగ్గొండి నుండి అయినవోలు కు, జి. వెంకన్న అయినవోలు నుండి ఇంతేజార్ గంజ్ కు, ఈ.వీరభద్ర రావు శాయంపేట నుండి పర్వతగిరి కి, డి.దేవేందర్ పర్వతగిరి నుండి కమలాపూర్ కు, ఈ.నరసింహారావు మడికొండ నుండి టాస్క్ ఫోర్స్ కు, ఆర్.రణధీర్ అటాచ్డ్ కాజీపేట ట్రాఫిక్ నుండి వరంగల్ ట్రాఫిక్ కు, ఆర్.రామారావు వరంగల్ ట్రాఫిక్ నుండి కాజీపేట ట్రాఫిక్ కు, జె.నాగరాజు ఇన్తెజార్గంజ్ నుండి ఘన్పూర్ స్టేషన్ కు, వి.ఆర్ అటాచ్ టు మిల్స్ కాలనీ నుండి టాస్క్ ఫోర్స్ కు, కె.కిషోర్ విఆర్ నుండి హసన్పర్తి కి, వి.చరణ్ కుమార్ కమలాపూర్ నుండి వి ఆర్ కు, ఎండి.రవుఫ్ విఆర్ నుండి ఎస్సై 2 పాలకుర్తికి బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి రంగనాథ్ ఇవాల ఉత్తర్వులు జారీ చేశారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను జయప్రదం చేయండి

**పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ**

**సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్**




ములుగు, జులై 11 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ పునరుద్ధరణకై పోరాటం చేస్తున్న సిపిఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాల మీదుగా జులై 16 నుండి జులై 31 వరకు జరిగే పాతపెన్షన్ సాధన రథయాత్ర లో భాగంగా జులై 22న ఉదయం 11 గంటలకి ములుగు జిల్లాలి కేంద్రంలో జరగబోయే రథయాత్రలో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మడుగురి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల వృద్ధాప్య భవిష్యత్తును పెట్టుబడిదారీ దళారి చేతిలో పెట్టిన ఈ దళారి పెన్షన్ విధానం సిపిఎస్ ను అంతం అందించాలని పంతంతో చేపడుతున్నది ఈ పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర అని అంతిమ పోరాటంగా అభి నహీ తో కబీ నహీ అన్న నినాదంతో ఈ రథయాత్ర ను కొనసాగిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా ట్రెజరర్ నయీముద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సానికొమ్ము వినీత్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వినాయక్, మీడియా ఇన్చార్జ్ సమ్మయ్య, ములుగు జిల్లా పరిషత్ సూపరిండెంట్ సుధాకర్, ములుగు మండల పరిషత్ సూపరిండెంట్ భాస్కరరావు, వెంకటాపూర్ మండల పరిషత్ సూపరిండెంట్ వైస్ చందర్, జిల్లా పరిషత్ ఉద్యోగులు సౌమ్య రెడ్డి, మండల పరిషత్ ఉద్యోగులు లక్ష్మి, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మైపాథి అరుణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించిన సామాజిక న్యాయ వేదిక




హన్మకొండ, జులై 11 (తీన్మార్ న్యూస్):

హన్మకొండ కాకతీయ యూనివర్సిటీలో డాక్టర్ పట్టా పొందిన డాక్టర్ మైపథి అరుణ్ కుమార్ ను సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేష బోయిన సాంబయ్య యాదవ్ ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ సింఘ్ మంద వీర స్వామీలతో పాటు యూనివర్సిటీ పరిశోధకులు విద్యార్థి సంఘాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేశబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామంలో జన్మించిన మైపతీ అరుణ్ కుమార్ పి హెచ్ డి పట్టా పొందడం గర్వ కారణం. ఆదివాసీ సమాజానికి అరుణ్ కుమార్ మార్గ దర్శనం గా నిలిచారు అరుణ్ కుమార్ బాటలో ఇంకా చాలా మంది యువకులు నడిచి ఆదివాసీ సమాజానికి మార్గ దర్శకులుగా నిలవాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న పోరీక ఈశ్వర్ సింగ్ మాట్లాడుతూ విద్య అనేది గొప్ప ఆయుధం విద్యా వంతుడు సదా అన్ని. వేళలో అన్ని ప్రాంతాల లో గౌరవించబడతారు ప్రతి యువత విద్యను అభ్యసించి ప్రతి పౌరుని ద్వారా గౌరవ మర్యాదలు పొందినప్పుడు తాను చదివిన విద్యకు పౌరునికి సార్ధకత లభిస్తుందని ప్రతి పౌరుడు అరుణ్ కుమార్ మాదిరి డాక్టరేట్ పొంది గౌరవించబడాలని ఈశ్వర్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



మక్తల్, జూలై 11(తీన్మార్ న్యూస్):

మక్తల్ మండల కేంద్రంలోని 16వ వార్డులు మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 30 లక్షల సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి పూజ చేసి పనులు ప్రారంభించారు. నియోజవర్గాని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి కునుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజల సమస్యలు లేకుండా చూడాలనుకుంటున్నానని తెలిపారు.

# రేవంత్ రెడ్డి రైతులకు క్షేమాపన చెప్పాలి





- **ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

హన్మకొండ, జులై 11 (తీన్మార్ న్యూస్):

రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు అని చేసిన వాక్యలను నిరసిస్తూ హనుమకొండలోని కాళోజీ జంక్షన్ వద్ద ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం, ధర్నా చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత24గంటల కరెంట్, రైతు బంధు, రైతు బీమా, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న పథకాలను దేశవ్యాప్తంగా రైతులకు అందివాలనే సంకల్పంతో “అప్ కీ బార్ కిసాన్ సర్కార్” అనే నినాదంతో మా నాయకుడు ముందుకెళు న్నారు. దేశ ప్రజలు మరియు దేశ వ్యాప్తంగా రైతులు అందరు సీఎం కేసీఆర్ వెంట వస్తున్నారు. రేవంత్ రెడ్డి రైతులకు 24గంటల ఉచిత కరెంట్ ను వద్దు అని చెప్పిన కాంగ్రెస్ మనుగడ ఉండదు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని పాతర పెడతాం. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిన అనేక మంది రైతుల బలిదానం చేసింది. కేంద్ర మంత్రుల కొడుకులు వారి వాహనాలతో తొక్కించి రైతులను హత్య చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు , మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి గారు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి




- **అంబేద్కర్ విగ్రహనికి దరఖాస్తు అందజేస్తూ నిరసన**

డిండి, జులై 11 (తీన్మార్ న్యూస్):

గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్స్ పత్రం అందజేయడం జరిగింది. మంగళవారం డిండి మండలం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ గత ఆరు రోజులుగా కార్మికుల సమ్మె చేయడం జరుగుతుంది జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ఉధృతంగా జరుగుతుందని కార్మికులు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో 12200 గ్రామపంచాయతీలో సుమారుగా 63000 మంది గ్రామపంచాయతీ కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని వారి యొక్క డిమాండ్ అయినటువంటి కనీస వేతనం నెలకు 2600 వేల రూపాయలు ఇవ్వాలని ప్రస్తుతం ఇస్తున్న 8500 పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏమాత్రం సరిపోవడం లేదని అదేవిధంగా ఉద్యోగ భద్రత అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని ప్రతి కార్మికునికి పీఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పోరాడి సాధించిన తెలంగాణలో గ్రామపంచాయతీ కార్మికులకు వాటి ఫలాలు అందడం లేదని ధనవంతులు ధనవంతుల్లాగానే కార్మికులు కార్మికులు లాగానే మిగిలిపోతున్నారని కావున అసమానతలు పోయి ప్రభుత్వ పలాలు అందరూ దక్కాలని కార్మికులకు కేరళ తరహాలో కనీసం రోజుకు 700 రూపాయలు అయినా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కెసిఆర్ అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థలు లేకుండా తెలంగాణ రాష్ట్రంలో అందరినీ పర్మినెంట్ చేస్తానన్న హామీ అమలు చేయకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ఉన్నారని వారిని పేర్మినేట్ చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికులను రోడ్డున పడేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మి వాటిని ప్రైవేటు వారికి అప్పజెప్తున్నారని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానాలపై కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి మండల అధ్యక్షుడు బుసిపాక లింగమయ్య జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రామావత్ జవహర్ లాల్ లాబాను ఎర్ర గణేష్ పరమేష్ భారతి రవి లింగమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన తెలంగాణ

మహానగరంలో మహంకాళికి బోనాలు
భాగ్యనగరంలో బల్కంపేట బోనాలు
బోనమెత్తిన భాగ్యనగరం
ఆషాడంలో హైదరాబాదులో బోనాలు
డబ్బులతోదరువు తో దండిగా పూజలు!!

సికింద్రాబాద్ లో శివసత్తులఆట పాటలు
పసుపు కుంకుమతో తల్లి కి పూజలు
గ్రామ గ్రామాన ఘనంగా బోనాలు
సాక పెట్టి సంతోషంగా ఉండాలని
కోరే భక్తులు
బైండ్ల ల్లో ఆటపాటలు!!

తల్లికి పల్లె పల్లెనా పట్నాలు
సబ్బండ వర్గాలు జరుపుకునే పండుగ
పోతరాజుల కొరడాలు
తీన్మార్ దరువుల గనాలు
మహంకాళి బోనాలు!!



రచన
**దేవులపల్లి రమేశ్**
నంగునూర్,
సిద్దిపేట జిల్లా
9963701294

## నీళ్ళ కోసం అల్లలాడుతున్న జనం



- **అధికారులకు ముందు చూపు లేకనే నీటి కష్టాలు**

పాలేరు, జూలై 11(తీన్మార్ న్యూస్):

ఎండా కాలంలో కూడా చెరువులు మత్తడి దూకుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది వేడుకలో బాగంగా చెరువుల పండుగ ఘనంగా జరిపారు. పండుగ చేసి రోజులు కూడా గడవక ముందే నీళ్ళు లేక చెరువులు వెల వెల బోతున్నాయి. ఇక కూసుమంచి మండల పరిధిలోని పాలేరు జలాశయం అడుగంటిపోయింది. వానలు రాక ఆలస్యం అవడంతో అధికారులకు ముందు చూపు లేకపోవడంతో పాలేరు నియోజకవర్గంలో దాదాపు 70 పైగా గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. అలాగే సీల్టు తీసివేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఉన్నపళంగా సీల్టు తొలిగించే కార్యక్రమం మొదలు పెట్టారు. మరమ్మత్తు కోసం మిషన్ భగీరధ నీటి విడుదల నిలుపుదల చేశారు. సాగర్ జలాలు కూడా విడుదల కాకపోవడం వర్షాలు కురవకపోవడంతో నీటి కష్టాలు రేటింపు అయ్యాయి. కనీసం తాత్కాలికంగా నీటి ఎద్దడిని అధిగమించే ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికులపై కేసీఆర్ నిరంకుశ వైఖరి

- **బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి నాగనమోని చెన్నరాములు**

పెబ్బేరు, జూలై 11(తీన్మార్ న్యూస్):



తెలంగాణ వస్తే సమ్మెలు ఉండవని ఒకప్పుడు వ్యాఖ్యానించిన కేసీఆర్, నేడు పంచాయతీ కార్మికులపై నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జీ నాగనమోని చెన్నరాములు విమర్శించారు. న్యాయంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఉగ్రవాదుల్లా చూస్తోందని ఆయన మండిపడ్డారు. పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి నాగనమోని చెన్నరాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని, పెండింగు బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తామని ఆయన అన్నారు.



## యాదాద్రి సన్నిధిలో ఘనంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదిన వేడుకలు

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్):

ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు జన్మదిన వేడుకలు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మోత్కుపల్లి అభిమానులు, ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా మంగళవారం యాదాద్రి కి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి పాదాల వద్ద అభిమానులు, పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేయించి శాలువా, గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు, కర్రే వెంకటయ్య, మెట్పల్లి శ్రీధర్ గౌడ్, గడ్డం మీదిరవీందర్ గౌడ్, బొట్ల నరహరి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ముకుంద రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నగరపు ప్రసాద్, మదర్ డైరీ డైరెక్టర్లు చింతల పూరి వెంకట్రాంరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, సర్పంచ్ ధర్మేందర్ సింగ్, గంధ మల్ల నరసింహులు, మోత్కుపల్లి రవి, బాలకృష్ణ, నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- రేవంత్ రెడ్డి వాఖ్యలపై భగ్గుమన్న మండల బిఆర్ఎస్ నాయకులు



రాజాపేట, జూలై 11(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రైతులకు కెసిఆర్ సారథ్యంలో అమలవుతున్న 24 గంటల కరెంటు గురించి అమెరికా లో తానా సభల్లో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిచ్చికూతలు కూశారు. రైతాంగానికి ఇస్తున్న 24 గంటలు అవసరం లేదు వారికి ఉచితం కరెంటు అవసరం లేదు 3 గంటల కరెంటు మాత్రం ఇస్తే సరిపోతుంది అని అని ఎద్దేవా చేశారు. ఇది వరలో పాలించిన కాంగ్రెస్ పార్టీ రైతులను హరిగోసపెట్టి విషయం మనకు తెలిసినదే మల్ల రేవంత్ రెడ్డి రూపంలో రైతులకు మళ్ళా శాపంగా కాంగ్రెస్ పార్టీ తయారయిందని దీనికి నిరసనగా మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, గుంటి మధుసూదన్ రెడ్డి ఎర్ర గోకుల జస్వంత్, యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, సట్టు తిరుమలేష్, గుర్రం నరసింహులు, బెడిద వీరేశం, ఎర్ర గోకుల రాజు, రేడ్డబోయిన రాజు, గోపగాని యాదగిరి, బాల్డ్ సిద్ధులు, బీకాంసింగ్, గొల్లన రవి, మోత్కుపల్లి బాలకృష్ణ, మహిళా నాయకురాలు చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు సంఘీభావం




దామరచర్ల, జూలై 11(తీన్మార్ న్యూస్):

దామరచర్ల మండల వ్యాప్తంగా గ్రామ పారిశుధ్య కార్మికులు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరుకున్న సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారి దీక్షలో కూర్చొని వారి యొక్క సమస్యల పరిష్కారానికి సంఘీభావం తెలపారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు సందాల శంబయ్య మాదిగ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తమ పిల్లలను కుటుంబాన్ని సైతం వదిలి ఏ ఒక్క వ్యక్తి కూడా ఇంట్లో నుంచి బయటకు రాని సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ బాగు కోసం, రాష్ట్ర బాగుకోసం, పల్లెల బాగుకోసం తమ విధులను యధావిధిగా నిర్వర్తించి కరోనాని పారదొలినటువంటి గ్రామ పంచాయతీ సిబ్బంది యొక్క జీతాలను పెంచడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి లేబర్ ఆక్ట్ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలను తక్షణమే 20 వేలకి పెంచాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, తక్షణమే గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్, గ్రామపంచాయతీ పరిశుద్య కార్మికుల సంఘం, దామరచర్ల మండల అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు, కోశాధికారి జహీర్, కార్మికులు పాపా నాయక్, కోట రాంబాబు, సైదయ్య, బంటు నాగయ్య, పరంగి నాగయ్య,లక్ష్మణ్, సోమ్మ, సంధ్య, జూలమ్మ, కాశమ్మ, నాగ మల్లయ్య, బంగారి, బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 12న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్

దామరచర్ల, జూలై 11(తీన్మార్ న్యూస్):

రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 12న జరుగు రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు, కళాశాలల బంద్‌ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో విద్యారంగం భ్రష్టు పట్టిపోతున్నదని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం వలన దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. విద్యాసంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన విద్య వ్యవస్థ సంక్షోభంలో కోరుకుపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదని అన్నారు. హై స్కూల్ లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం పెట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మున్సిపల్ కార్మికుల తో కాకుండా రెగ్యులర్ స్కావెంజర్ల ను నియమించాలని, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సరిపడా నిధులను కేటాయించాలని, విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వ విద్యాసంస్థల మూసివేత ఆలోచనలు విరమించుకోవాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణు, అజయ్, పవన్, నరేష్, ప్రవీణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల ఆవేదన

- అవినీతి ఆరోపణలు నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధం
- సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్



గుండాల, జూలై 11(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారులు సర్పంచ్ చిందం వరలక్ష్మి చిందం ప్రకాష్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో స్థానిక ఎమ్మెల్యే మాపై అవినీతి ఆరోపణలు కార్యకర్తలతో చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాలుగా పార్టీకి అనేక సేవలు చేసినప్పటికీ తగినంత గుర్తింపు ఎమ్మెల్యే ఇవ్వలేదని సొంతంగా ప్రజలతో ఎదిగి ప్రజల ఆశీర్వాదంతో సర్పంచిగా గెలిచిన నన్ను రాజీనామా చేయాలంటూ అవినీతి ఆరోపణలు చేస్తున్నారని నాపై అవినీతి ఆరోపణలు నిరూపించినట్లయితే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని అన్నారు. నన్ను రాజీనామా చేయాలనే ముందు ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్న ప్రజా ప్రతినిధులనూ ఎంతమందిని రాజీనామా చేయించి పార్టీలోకి తీసుకున్నారో చెప్పాలన్నారు. భూకబ్జాలు ఇసుక దందాలు పిడిఎఫ్ బియ్యం దందాలు చేసే వారికి బిఆర్ఎస్ పార్టీ కొమ్ముకాస్తుందని ఎలాంటి అవినీతికి పాల్పడిన నన్ను రాజీనామా చేయమని ఒత్తిడి చేయడం హేయమైన చర్యాని అన్నారు. త్వరలో నారాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ లో మొదలు కాబోతుందని మీడియా ముఖంగా తెలిపారు

# గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి



యాచారం,జూలై 11(తీన్మార్ న్యూస్):

నిర్బంధాలు ఆటంకాలతో సమస్య పరిష్కారం కాదు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలి అని యాచారం మండలం లో 6 వరోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మంతన్ గౌరెల్లి మాజీ ఎంపిటిసి తవునాయక్, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె ప్రకటించి ఆరు రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులతో సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఆటంకాలు కల్పించడం సరైన పద్ధతి కాదని అన్నారు. వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జేఏసీ నేతలతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ రైతు సంఘం యాచారం మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ తావు నాయక్, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాచారం మండల కేంద్రంలో మంగళవారం రోజు సమ్మె శిబిరాన్ని నాయకులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండి, డిమాండ్లను సాధించేంతవరకు పోరాడాలని కోరారు. సమ్మెకు కార్మిక సంఘాల్లో ప్రజా సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తుందని, ప్రభుత్వం స్పందించకపోతే అన్ని రాజకీయ పక్షాలు కలుపుకొని సమ్మెకు మద్దతుగా కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. కొంతమంది అధికారులు ప్రజాప్రతినిధులు అత్యుత్సాహం ప్రదర్శించి సమ్మెను విచ్చేనం చేయటానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి ప్రయత్నాన్ని మానుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరూ కూడా కార్మికులు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. అన్నింటికి సంబంధించి సమ్మె సంపూర్ణంగా కొనసాగుతుందని కార్మికులంతా ఐక్యంగా ఉండే పోరాడితేనే హక్కులు సాధిస్తారని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కారోబార్లు నరేందర్, జగన్, రాము, రమేష్, జంగయ్య, బాలు, లాలయ్య, కృష్ణ, యాదగిరి కార్మికులు తధితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాచకొండ కన్నమ్మ మరణం తీరని లోటు



మంచాల్, జూలై 11(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ రాచకొండ వాసవి పరమేష్ అమ్మ కన్నమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు లింగంపల్లి గ్రామానికి విచ్చేసి కన్నమ్మ పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతు రాచకొండ కన్నమ్మ మరణం కుటుంబానికి, గ్రామ ప్రజలకు తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, లింగంపల్లి సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, సర్పంచ్ వినోద మూర్తి, వార్డ్ మెంబర్ ఐలయ్య, నాయకులు బూర శివ గౌడ్, మహేష్, సురేష్, మహేందర్, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాజాపేట, జూలై 11(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు ముందు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 6 రోజు సమ్మెకు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుడిగే పెంటయ్య, ఎర్రోళ్ల బాబు దూది వెంకటాపురం ఎంపీటీసీ, ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్, ఓబిసి మండల ప్రెసిడెంట్ బొంత సుధాకర్, ఎన్ఎస్యుఐ జిల్లా సెక్రటరీ రవీంద్రనాయక్ చావహన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్, సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. సమ్మె నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఇంజ నరేష్ రూ.5000/- రూపాయలు, బుడిగే పెంటయ్య రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మండలాధ్యక్షుడు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి ఒక్క కార్మికున్ని పర్మినెంట్ చేయాలని, 251 జీవన రద్దు చేయాలి అని, గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబంలోఒకరికి ఉద్యోగం కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు.

## మాల్ ని సందర్శించిన యాచారం సిఐ సైదయ్య



- సీసీ కెమెరాల పై అవగాహన -సీసీ కెమెరాలతో గ్రామాల్లోనూ పోలీసుల నిఘా
- దొంగతనాలు,అక్రమాలకు చెక్

యాచారం, జూలై 11(తీన్మార్ న్యూస్):

యాచారం మండలం, మాల్ గ్రామంని మంగళవారం రోజు కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య సందర్శించి పరిశీలన చేశారు. ఇక్కడ పరిస్థితులను స్థానిక ఎస్ఐ గోపాల్ ని అడిగి తెలుసుకున్నారు. సిఐ సైదయ్య మట్లాడుతు నిఘా నేత్రాల ఏర్పాటుతో వ్యాపార సముదాయాల్లో దొంగతనాలు జరగకుండా నివారించే వీలుంది. అంతే కాకుండా ప్రత్యేకంగా ప్రతీ మంగళ వారం అంగడి ఉంటుంది. సంతలోనూ ఎలాంటి దొంగతనాలు, అక్రమాలకు తావు లేకుండా నిఘానేత్రాలు సహకారిస్థాయ్ అని అన్నారు. సీసీ కెమెరాలు వలన దొంగతనాలు నిర్మూలించుటకు, వాస్తవాలు తెలుసుకోవడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరమ్ మాల్ క్రూజర్ యూనియన్ సభ్యులతో మాట్లాడుతు డ్రైవర్స్ అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని క్రూజర్ డ్రైవర్లను ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమములో ఎస్ఐ గోపాల్, పెట్రోల్ మొబైల్ కానిస్టేబుల్ కృష్ణ, వినోద్, నేర విబాగం సిబ్బంధి నర్సింహ, ఇథియాస్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మంద లింగం, క్రూయిజర్ యూనియన్ సభ్యులు తథితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం మిస్టరీ చేదించిన పోలీసులు

- పెద్దేముల్ ఎస్సై విద్యాచరన్ రెడ్డి, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు

పెద్దేముల్, జూలై 11(తీన్మార్ న్యూస్):

రెండు రోజుల క్రితం పెద్దేముల్ మండలం కందనెల్లి తాండా వై జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం మీస్టరీ వీడింది. కర్ణాటకు చెందిన నిందితుడు తుఫాన్ వాహనంతో ఢీ కొట్టి పారిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 24 గంటల్లో మిస్టరీని చేధించారు. మంగళవారం పెద్దేముల్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 9వ తేదీన ధారూర్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన కమ్మరి ప్రణయచారి తన ఆటోలో పెద్దేముల్ మండలం తడ్డెపల్లి నుంచి తాండూరు వైపు వస్తుండగా మార్గమధ్యలోని కందనెల్లీ తాండా వై జంక్షన్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెలిసిందే. మృతుని తండ్రి సురేష్ చారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి నేతృత్వంలో విచారణ ముమ్మరం చేశారు. సీసీ పుటేజీ, టెక్నాలజీ స హాకారంతో ప్రయణచారి ప్రయాణిస్తున్న ఆటోను కర్ణాటక రాష్ట్రం జహీరాబాద్ కు చెందినది గుర్తించారు. ఎండీ అన్సారీ అనే వ్యక్తికి చెందిన తుఫాన్ (కేఏ32 బీ 3371) 9వ తేదీన రాత్రి అజాగ్రత్తగా, అతి వేగంతో నడిపి ప్రయణచారీ ఆటోను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. కేసు నమోదైన 24 గంటల్లో నిందితున్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితున్ని రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపారు. మరోవైపు కేసును 24 గంటల్లో చేధించడం పట్ల వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పెద్దేముల్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డిని, విచారణ బృందాన్ని కూడా అభినందించారు.





# పారిశుధ్య కార్మికుల సమ్మెతో పేరుకుపోతున్న చెత్త





పాలేరు, జూలై 11(తీన్మార్ న్యూస్):

గత ఆరు రోజులుగా విధులకు హాజరు కాకుండా తమ డిమాండ్స్ కోసం పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. పారిశుధ్య కార్మికులు విధుల్లో లేని లోటు స్పష్టం చేసే దృశ్యం సరిగ్గా సరిపోతుంది. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై, రోడ్ పక్కన ప్లాస్టిక్, చెత్త పేరుకుపోయింది. ఇప్పటికే అన్ని గ్రామాల్లోనీ పారిశుధ్య కార్మికులు దాదాపుగా సమ్మెలో పాల్గొనడంతో పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. అసలుకే వాన కాలం కావడంతో రోడ్లపై, మురుగు కాల్వల్లో చెత్త చెదారం పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారయ్యాయి. దీంతో మురుగు కాల్వల్లో దోమలు, ఈగల బెడద విపరీతంగా పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు భయపడుతున్నారు. ఈ సీజన్ లో అసలుకే అంటూ రోగాలు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఫ్రై డే డ్రై డే కార్యక్రమాలు ఆగిపోయాయి. పూర్తి స్థాయిలో శానిటేషన్ ఆగడంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. సర్పంచులు ప్రవేట్ వ్యక్తుల చేత పారిశుధ్య పనులు చక్కబెట్టే ప్రయత్నం చేస్తుంటే పారిశుధ్య కార్మికులు వారికి అడ్డుగా వెళ్లి పనులను ఆపుతు ఆటంక కలిగిస్తున్నారు. చేసేదేమీ లేక సర్పంచులు కూడా వెనకడుగు వేస్తున్నారు.

## రామన్నపేటలో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

- అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం
- డాక్టర్ అశ్విన్ కుమార్

ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని డాక్టర్ అశ్విన్ కుమార్ అన్నారు. మునిపంపుల పిహెచ్సి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ప్రపంచ జనాభా దినోత్సవంలో డాక్టర్ మాట్లాడారు. పెరుగుతున్న జనాభా అనర్థాలకు కారణం అవుతుందన్నారు. ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీని ఐక్యరాజ్యసమితి వారి ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా జనాభా దినోత్సవం నిర్వహించుచున్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న జనాభాను నియంత్రించేందుకు, స్త్రీ పురుషుల మధ్య సమానత్వం, మానవ హక్కులు, బాల్య వివాహాలు, కుటుంబ సంక్షేమం,( మాతా,శిశువు )అధిక జనాభా వల్ల కలిగే నష్టాలు వంటి విషయాలపై అవగాహన కల్పించడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు. జనాభా పెరుగుదల వలన ఉద్యోగ, ఉపాధి, ఆహార, విద్యా, వైద్యము, గృహ వసతి కల్పన, పరిశుభ్రమైన మంచినీరు, శాంతిభద్రతలు రవాణా సమస్యలతో పాటు అభివృద్ధికి ఆటంకం, ఇంకా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ప్రజల్లో అవగాహన లోపించడమే ఈ అధిక జనాభాతో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల అయినా కూడా ఇంకా అభివృద్ధి చెందుతున్న దశ లోనే ఉన్నది. సంపూర్ణ అక్షరాస్యత సాధించినప్పుడే ఈ అధిక జనాభా వల్ల కలిగే సమస్యల పట్ల అవగాహన పెంచుకొనవచ్చు. కావున ప్రతిఒక్కరు కుల, మతాలకతీతంగా, జనాభాను నియంత్రించుటకు కుటుంబ నియత్రణ పాటించాలని అన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా అందరూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలి.(టార్గెటెడ్ కపుల్స్ స్త్రీలు 49 సంవత్సరముల వయసు వరకు,పురుషులు 49 సంవత్సరములు వరకు) కుటుంబ నియంత్రణలో శాశ్వత తాత్కాలిక పద్ధతులు అవలంబించవచ్చు. శాశ్వత పద్ధతులు ట్యూబెక్టమి, వ్యాసెక్టమి, డబుల్ బటన్ హొల్ వంటి ఆపరేషన్ పద్ధతులు ఆచరించవచ్చు. తాత్కాలికపద్దతులను( ఓరల్ పిల్స్ కాపర్ టీ, అలాగే కండోమ్స్, అంతర ఇంజెక్షన్, మాలాడి టాబ్లెట్స్ లాంటివి ఉపయోగించి, తాత్కాలికంగా సంతానోత్పత్తిని నియంత్రించవచ్చు. సాధ్యమైనంత మేరకు యువతీ యువకులు వెంటనే సంతానోత్పత్తికి ప్రయత్నం చేయకుండా, తాత్కాలిక పద్ధతుల్ని పాటించి, తర్వాత ఒక సంతానానికే శాశ్వత పద్ధతుల్ని ఆచరించాలని కోరారు. కొంతమంది యువతి యువకులు తమకు ముందు ఆడ శిశువు జన్మించటం వల్ల, రెండవ సంతానం కుమారుడు జన్మిస్తాడని, ఎదురు చూస్తుంటారు. దీనితో నియంత్రణ జరగకుండా జనాభా పెరుగుతుంది. కావున ప్రస్తుత పరిస్థితుల్లో ఆడ మగ కు తేడా లేదు. మహిళలు కూడా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. కావున మనసులో అపోహలు తొలగించి, ఏ శిశు వైనా కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. ప్రస్తుతం భారతదేశంలో, బర్త్ రేట్ సెకండ్ కు ఒక శిశువు జన్మిస్తుంది. ఇదే విధంగా జనాభా పెరుగుదల ఉంటే త్వరలోనే మనం చైనా ను అధిగమిస్తాం అన్నారు. జనాభా పెరుగుదలకు మరొక ముఖ్య కారణం డేత్ రేట్ తగ్గడం. వైద్యం అందుబాటులోకి వచ్చిన తర్వాత డెత్ రేట్ తగ్గి జీవితకాలం పెరుగుతుంది. ఇప్పుడున్న జనాభా ప్రకృతి వనరులు విరివిగా ఉపయోగించడం వలన భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కేవలం కుటుంబ నియంత్రనే కాకుండా కుటుంబ సంక్షేమానికి (మాత శిశువు )కృషి చేయాలని తెలిపారు.జీవితంలో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మరొక శిశువు కావాలనుకున్నప్పుడు (కుటుంబనియంత్రణపాటించినవారు)రీ కేనలైజేషన్ ద్వారా సంతానోత్పత్తి ని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఆశ్విన్ కుమార్,పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ మహేందర్, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ చందస్వి, డాక్టర్ వెంకట్, ఎం ఎల్ హెచ్ పీ బేబీ శాలిని, రాణి, సూపర్ వైసర్లు చంద్రకళ, గోపాల్, విజయ కూమరి, వానిశ్రీ, ఎంపి హెచ్ ఏ మెల్ మల్లేష్, ఏఎన్ఎం లు మంజుల, సాదీయా, గౌసియా, గీత, కేతమ్మ, పద్మ, ఆదిలక్ష్మి, విజయ, శ్యామల, సంధ్య, రజిత, ప్రశాంతి, అరుంధతి, కవిత, మరియు ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు





- ఎన్డిఆర్ఎఫ్ ప్రతిస్పందన దళం

వలిగొండ, జూలై 11(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో జాతీయ విపత్తు(ఎన్.డి.ఆర్.ఎఫ్) ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాలు వరదలు, తుఫాన్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సును జాతీయ విపత్తు ప్రతిస్పందన దళ కమాండర్ ముఖేష్ కుమార్, ఇన్స్పెక్టర్ మద్దిలేటి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామ పరిధిలో మూసీ నది పరివాహక ప్రాంతాలలో ముంపుకు గురయ్యే ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, ఎమ్మార్వో గణేష్, సర్పంచ్ బొడ్డుపల్లి ఉమ, ఎంపీవో అంజిరెడ్డి, ఆర్ఐ రాజేష్ కుమార్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రేణుక, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం





- పాల్గొన్న మండల ముఖ్య నాయకులు

**భువనగిరి, జూలై 11(తీన్మార్ న్యూస్):**

మండలంలోని వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జనగం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ గ్రామంలో మిగిలిన పలు సమస్యలను అతి త్వరలో పూర్తి చేసుకుంటామని, గ్రామానికి అన్ని విధాలుగా స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని, అందులో భాగంగానే బీసీ కమిటీ హాల్ ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నిధులు కేటాయించినందుకు, ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, గ్రామాలలోని చెరువులు నిండుకుండలా ఉన్నాయని, గత ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యేకు 90 శాతం ఓట్లు వేశామని, ఈసారి జరగబోయే ఎన్నికల్లో 100 శాతం ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలకు ఉందని ఆయన అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి జరగబోయే ఎన్నికల పట్ల ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని, ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అనేక సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ అందేలా కృషి చేస్తున్నారని, ఈసారి జరగబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో శేఖర్ రెడ్డిని గెలిపించి మంత్రి పదవి చేపట్టే దిశగా నియోజకవర్గ ప్రజలు శేఖర్ రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ నీల పోశెట్టి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు





**బెజ్జంకి, జూలై 11(తీన్మార్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని ఆ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే రసమయి హాజరై మాట్లాడుతూ రైతులకు బీఆర్ఎస్ పార్టీ అందిస్తున్న 24గంటల ఉచిత విద్యుత్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టి బొమ్మ దగ్ధం చేశామని .సీఎం కేసీఆర్ రైతులకు కొండంత అండగా నిల్వడం ఓర్వలేకనే రేవంత్ రెడ్డి విషపూరిత వ్యాఖ్యలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల లక్ష్మన్,కచ్చు రాజయ్య,బోనగిరి శ్రీనివాస్,మోహన్,మ్యాకల శ్రీకాంత్,బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుంచే పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి..

- కవి విశ్రాంత ఉపాధ్యాయుడు అనంతవరం మాణక్యలింగం..
- తాను రాసిన పుస్తకాలు పాఠశాల గ్రంథాలయానికి అందజేత..

**కోహెడ, జూలై 11(తీన్మార్ న్యూస్):**

పాఠశాల స్థాయి నుంచి విద్యార్థినీ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని కవి విశ్రాంత ఉపాధ్యాయుడు అనంతవరం మాణక్యలింగం అన్నారు. పాఠశాల గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా గుండారెడ్డిపల్లిలో ఉపాధ్యాయులు విద్యార్థుల బృందం ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి మాణిక్య లింగం తాను రాసిన పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు పద్య పఠనం చేసి వినిపించారు. రాగయుక్తంగా చదవాలని తెలిపారు. తరగతి పుస్తకాలతో పాటు జ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు చదవాలన్నారు. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం అన్నారు. ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీ, ఉపాధ్యాయులు రవి, రమాదేవి, మంజుల, నాగరాజు, చంద్రమౌళి, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి పై ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారు

**టిపిసీసీ అదికార ప్రతినిధి భవానిరెడ్డి**



**సిద్దిపేట, జూలై 11(తీన్మార్ న్యూస్):**

అమెరికాలో ఎన్ఆర్ఐల చిట్‌చాట్‌లో రైతు బందు, ఉచిత విద్యుత్ పై కాంగ్రెస్ విధానం మీద రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో ఉచిత విద్యుత్ ఏ మేరకు అవసరమో వివరిస్తే బీఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తున్నారని టిపిసీసీ అదికార ప్రతినిధి భవానిరెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చెయ్యటాన్ని భవానిరెడ్డి తప్పుబట్టారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రేస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ప్రజలో వస్తున్న ఆదరనను చూసి ఓర్వలేకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని, దమ్ముంటే ప్రజా క్షేత్రంలో తేల్చుకోవాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ములుగు, జూలై 11(తీన్మార్ న్యూస్):**



అనారోగ్యంతో మండల కేంద్రం ములుగు గ్రామానికి చెందిన శెట్టి రాములమ్మ అనే మహిళ మరణించగా ఉమ్మడి మెదక్ జిల్లా డిజిసిబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం ములుగు గ్రామంకు చెందిన శెట్టి రాములమ్మ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బట్టు అంజిరెడ్డి ఆ కుటుంభం ను పరామర్శించి రూ.10వేలు రూపాయలు ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. మృతుని కుటుంబంకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్థానికులు టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు శ్రీను, దినేష్ గౌడ్, హరీష్ గౌడ్, జైపాల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేటి విద్యాసంస్థల బందును విజయవంతం చెయ్యండి.

**సిద్దిపేట వామ పక్ష విద్యార్థి సంఘాలు ఐక్య కార్యాచరణ.**




**సిద్దిపేట, జూలై 11(తీన్మార్ న్యూస్):**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని వామ పక్షా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నాడు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యనాథ్, ఏ.ఐ.ఎస్.బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు లు మాట్లాడుతూ... రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలల్లో పెండింగులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు ప్రతి విద్యార్థికి రెండు జాతల యూనిఫామ్స్ అందజేయాలన డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని, మన ఊరు-మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేసి, నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇష్టరాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి, ఫీజు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ ఆషాడ మాస ముగింపు ఉత్సవాలు



**యాదాద్రి భువనగిరి, జూలై 11(తీన్మార్ న్యూస్):**

కాచారం గ్రామంలోని కైలాసపుర శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర దేవాలయంలో ఆషాడమాస ముగింపు ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరిగాయి. పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎస్ఎన్ తెలుగు న్యూస్ ఛానల్ సిఎండి సామా శ్రీధర్ సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ఫల పుష్ప వస్త్ర ప్రధానం చేశారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఎన్ సి.సంతోష్ గుప్తా జన్మదిన సందర్భంగా దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రసాద వితరణ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వీర హనుమాన్ దేవాలయ ఉద్యోగి బస్సా సురేష్, ఆర్యవైశ్య నాయకుడు బచ్చు గణేష్, సిద్దిపేట వాస్తవ్యులు కాశీయాత్ర గౌరిశెట్టి ఆంజనేయులు కుమారుడు కోడలు మనుమడు, మనవరాళ్ళు, లక్ష్మీకాంత్ గైని, భీమ్రాజ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకుడు, నేను సైతం వ్యవస్థాపకుడు సర్దార్ పంజాల వెంకన్న గౌడ్, ప్రముఖ పాత్రికేయుడు ప్రభాకర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## గొలనుకొండ గ్రామంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



**ఆలేరు, జూలై 11(తీన్మార్ న్యూస్):**

మండలంలోని గొలనుకొండ గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. అనంతరం పలు సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆలయంలో, మసీదులో ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, సర్పంచులు, యూత్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, గ్రామ శాఖలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఆత్మకూర్(ఎం), జూలై 11(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ ఈరోజు ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మెయిన్ రోడ్ దగ్గర బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బిసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రేస్ పార్టీ ని రేవంత్ రెడ్డి ని వచ్చే ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేయాలని, ఇప్పటికైనా కాంగ్రెస్ జెండా పట్టుకొని తిరిగే రైతులు ఒక్కసారి ఆలోచన చేయాలని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రైతులే కాంగ్రేస్ పార్టీని ఓడించి రైతు బందావుడు కేసీఆర్ ను మళ్ళీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, భిక్షపతి, దశరథ, నర్సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాను ప్రకాష్, శేఖర్, అజీమ్, శాంతన్, అబ్బా సాయిలు, శ్రీను, మద సత్తయ్య, మధు, మల్లికార్జున్, సతీష్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

**ఆలేరు, జూలై 11(తీన్మార్ న్యూస్):**

ఈనెల13వ తారీఖున ఆలేరులో జరగబోయే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ని హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ ఆయన నివాసంలో నూతన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదం అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు.



# ఓ మై బేబీ..

**ఆడియన్స్ తట్టుకోగలరా?**




ఈ వారం ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమాల్లో మంచి క్రేజ్ సంపాదంచుకున్నది బేబీనే. ఈ సినిమా ప్రి లుక్ పోస్టర్ నుంచే ఒక రకమైన క్యూరియాసిటీని కలిగిస్తూ వచ్చింది. హృదయ కాలేయం లాంటి సెటైరిక్ మూవీతో దర్శకుడిగా పరిచయం అయి.. జాతీయ అవార్డుల్లో సత్తా చాటిన కలర్ ఫొటో మూవీకి కథ అందించడంతో పాటు నిర్మాతగా కూడా వ్యవహరించిన సాయిరాజేష్ రూపొందించిన చిత్రమిది. ఈ సినిమా నుంచి కొన్ని నెలల ముందు రిలీజ్ చేసిన ఓ రెండు ప్రేమ మేఘాలిలా సాంగ్ యూట్యూబ్‌లో, సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా లాంచ్ చేసిన ట్రైలర్ కూడా మంచి స్పందన తెచ్చుకుంది. ప్రి రిలీజ్ బజ్ బాగా ఉన్న ఈ సినిమాను జులై 14న విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సెన్సార్ కూడా పూర్తి చేశారు. ఆల్రెడీ యుఎస్‌కు బేబీ కేడీఎంలు కూడా డెలివరీ అయిపోయినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచే ఈ సినిమా నిడివి గురించి సమాచారం బయటికి వచ్చింది. ఏకంగా 2 గంటల 58 నిమిషాల రన్‌టైమ్‌తో సినిమాను రిలీజ్ చేయబోతున్నారట. ఈ రోజుల్లో దాదాపు మూడు గంటల నిడివి అంటే ప్రేక్షకులు తట్టుకోగలరా అన్నది డౌట్. అర్జున్ రెడ్డి, రంగస్థలం లాంటి సినిమాలు 3 గంటల రన్‌టైంతోనే అద్భుతాలు చేసిన మాట వాస్తవమే. ఇటీవల ఆదిపురుష్ కూడా దాదాపు అంత రన్‌టైంతోనే రిలీజైంది. కానీ బేబీ లాంటి చిన్న సినిమా, పైగా లవ్ స్టోరీకి ఇంత నిడివి అంటే చాలా ఎక్కువ అనే అనిపిస్తోంది. ఇలాంటి సినిమాలు క్రిస్ప్ రన్ టైంతో ఉంటేనే బాగుంటుందేమో. కథలో ఎన్ని మలుపులున్నా.. ఎమోషన్లు వర్కవుట్ అయినా కూడా.. మరీ అంతసేపు ప్రేక్షకులను థియేటర్లలో కుదురుగా కూర్చోబెట్టడం అంటే సవాలే. మరి సాయిరాజేష్ కాన్ఫిడెన్స్ ఏమిటో?

# గేమ్ చేంజర్ నుంచి శంకర్ తప్పుకున్నాడా?




ఏడాదినర్థం కిందట మొదలైన రామ్‌చరణ్–శంకర్‌ల మూవీ ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. మొదట ఆరేడు నెలలు ఈ సినిమా షూటింగ్ సవ్యంగానే జరిగింది. ఎప్పుడైతే శంకర్ ఇండియన్–2 సినిమాను నెత్తిన వేసుకున్నాడో అప్పటి నుంచి గేమ్ చేంజర్ షూటింగ్‌కు కష్టాలు తప్పడం లేదు. హీరోలు ఒకేసారి రెండు, మూడు సినిమాలు చేసిన సందర్భాలున్నాయి కానీ.. ఒక దర్శకుడు ఒకే సారి రెండు సినిమాలు చేయడం బహుశా ఇదే తొలిసారేమో. ఇక మరోవైపు మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు ఈ సినిమా పూర్తవుతుందా అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ సెన్సేషనల్ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఇప్పుడీ సినిమా.. హిట్ సిరీస్ దర్శకుడు సైలేష్ కొలను చేతిలోకి వెళ్లిందని గత రెండు రోజుల నుంచి ఓ వార్త సంచలనం అవుతుంది. దాంతో శంకర్ ఈ సినిమా నుంచి తప్పుకున్నాడా? అని జోరుగా కామెంట్స్ వస్తున్నాయి. అయితే తాజాగా ట్రేడ్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సైలేష్ కేవలం గేమ్ ఛేంజర్‌కి సంబంధించిన కొన్ని చిన్న చిన్న ప్యాచ్ వర్క్ మాత్రమే చూసుకుంటున్నాడట. నటుడు రఘుబాబు తదితర కొందరు కారెక్టర్ ఆర్టిస్ట్ లపై సన్నివేశాలు మాత్రమే చేశాడట. అంతేగాని సినిమాలో హీరోపై కానీ ఏ ప్రముఖ సీక్వెన్స్‌లను కానీ సైలేష్ చెయ్యలేదని సమాచారం. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కార్తిక్ సుబ్బరాజు కథ అందించాడు. చరణ్‌కు జోడీగా కియరా అద్వానీ, అంజలీలు నటిస్తున్నారు. శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సునీల్, ఎస్.జే సూర్య కీలకపాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు థమన్ స్వరాలందిస్తున్నాడు.

# ఆ మాత్రం రెమ్యునరేషన్ ఇవ్వొచ్చు

ప్రస్తుతం ఇండియాలో హైయెస్ట్ రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోల్లో.. ప్రభాస్‌దే టాప్ ప్లేస్. బాలీవుడ్ ఖాన్ త్రయాన్ని సైతం ప్రభాస్ వెనక్కి నెట్టేసేలా హిందీలో క్రేజ్ సొంతం చేసుకున్నాడు డార్లింగ్. ప్రభాస్ ఫ్లాప్ సినిమా కూడా నార్త్ లో వంద–నూటాయాభై కోట్లు ఈజీగా కలెక్ట్ చేస్తుంది అంటే ప్రభాస్ ని నార్త్ ఆడియన్స్ ఏ రేంజులో ఓన్ చేసుకున్నారో అర్ధం చేసుకోవచ్చు. సౌత్ టు నార్త్... అమలాపురం టు అమెరికా, సెంటర్ ఏదైనా ప్రభాస్ సినిమా రిలీజ్ అవుతుంది అంటే కోట్ల వర్షం కురవాల్సిందే. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ నంబర్స్ చూపిస్తున్న ఏకైక హీరో ప్రభాస్ మాత్రమే అందుకే ప్రభాస్ ఎంత అడిగినా ఇవ్వడానికి, వంద కోట్లు స్పెండ్ చేయడానికి ప్రొడ్యూసర్స్ వెనుకాడట్లేదు. పారితోషికం విషయంలో అసలు ప్రభాస్ కి పోటీ ఉండే అవకాశమే లేదు. షారుఖ్, రజినీకాంత్ లని దాటేసి అత్యధిక రెమ్యునరేషన్ తీసుకుంటున్న హీరోగా ప్రభాస్ టాప్ ప్లేస్ లో ఉన్నాడు. ప్రస్తుతం 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో కలిసి చేస్తున్న 'సలార్' మూవీ సెప్టెంబర్ 28న రిలీజ్‌కు రెడీ అవుతోంది. హొంబలే ఫిలింస్ సలార్ సినిమాను రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సలార్ టీజర్‌కు భారీ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో సలార్ కోసం ప్రభాస్ రెమ్యూనరేషన్ ఎంత? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆదిపురుష్ సినిమాకు వంద కోట్లకు పైగా అందుకున్న ప్రభాస్, సలార్ కోసం అంతే అందుకుంటున్నట్టుగా తెలుస్తోంది. వంద కోట్ల రెమ్యునరేషన్ తో పాటు సలార్ బాక్సాఫీస్ లాభాల్లో 10% అదనంగా అందుకోబోతున్నాడట ప్రభాస్. ఈ లెక్కన ప్రభాస్ పారితోషికం ఏ రేంజ్‌లో ఉండబోతుందో అంటూ అంచనాలు వేసే పనిలో ఉన్నారు ట్రేడ్ వర్గాలు. సలార్ పార్ట్ 1 వెయ్యి కోట్లు, పార్ట్ 2 మరో వెయ్యి కోట్లు... మొత్తంగా రెండు సినిమాలు కలిసి రెండు వేల కోట్లు రాబడితే... ఇండియన్ సినిమా హిస్టరీలో ఇప్పటివరకూ ఏ హీరో అందుకోనంత హైయెస్ట్ రెమ్యూనరేషన్ ప్రభాస్ అందుకోవడం గ్యారెంటీ అంటున్నారు. అయినా ఆ రేంజ్ కలెక్షన్స్ రాబడుతున్న కటౌట్ కి ఆ మాత్రం ఇవ్వడంలో తప్పులేదులే.





# స్పెషల్ సాంగ్‌లో పూజ హెగ్డే

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్గా మంచి పాపులారిటీ సంపాదించింది హీరోయిన్ పూజ హెగ్డే.. పూజా హెగ్డే నటించిన చిత్రాలు ఈ మధ్యకాలంలో పెద్దగా సక్సెస్ కాలేకపోతున్నాయి. దీంతో ఈమెకు అవకాశాలు ఇవ్వడానికి కూడా దర్శక నిర్మాతల సైతం ఎక్కువ మక్కువ చూపలేదు. దీంతో వచ్చిన అవకాశం కూడా చేజారి పోతున్నాయి. ఇక టాలీవుడ్ డైరెక్టర్ త్రివిక్రమ్ మాత్రం పూజ హెగ్డేనా ఏదో ఒక సినిమాలో చిన్న పాత్ర అయినా సరే తనకోసం క్రియేట్ చేస్తూ ఉంటారు. దీంతో పూజ హెగ్డే త్రివిక్రమ్ మధ్య ఏదో సంబంధం ఉందంటూ పలువు రూమర్స్ కూడా వినిపించాయి. అంతేకాకుండా త్రివిక్రమ్ ఎక్కువగా పూజా హెగ్డే తోనే సినిమాలను తెరకెక్కించడంతో ఈ రూమర్లు మరింత బలాన్ని చేకూర్చాయని చెప్పవచ్చు. మహేష్ బాబు నటిస్తున్న గుంటూరు కారం సినిమాలో కూడా మొదట మెయిన్ హీరోయిన్ గా పూజా హెగ్డే అని అనుకోగా.. సెకండ్ హీరోయిన్గా శ్రీ లీలా అని అనుకున్నారు. ఇందుకోసం కొద్దిరోజు షూటింగ్ కూడా జరపడం జరిగింది. కానీ కొన్ని కారణాల చేత పూజ హెగ్డే ఈ సినిమా నుంచి తప్పించడం జరిగింది. మరొక హీరోయిన్ సంయుక్త మీనన్ పైన త్రివిక్రమ్ మనసుపడి ఆమెకు అవకాశం ఇచ్చారని వార్తలు కూడా వినిపించాయి. కానీ ఇప్పుడు తాజాగా మళ్ళీ త్రివిక్రమ్ గుంటూరు కారం సినిమా కోసం ఒక స్పెషల్ సాంగ్ రెడీ చేయబోతున్నారని తెలుస్తోంది. ఆ సాంగ్ కోసం హీరోయిన్ పూజా హెగ్డేను సెలెక్ట్ చేసినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయం తెలిసిన పలువురు నేటిజెన్లు సైతం త్రివిక్రమ్‌కు పూజా హెగ్డే మీద ఇంకా మోజు తీరలేదేమో అంటూ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ విషయం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతోంది.

# మొదటి సినిమాకే అందర్నీ వాడేశా..

'ఓ పిట్టకథ'తో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు నటుడు బ్రహ్మాజీ తనయుడు సంజయ్ రావ్ . దాదాపు మూడేళ్ల విరామం తరువాత రెండో సినిమా 'స్లమ్ డాగ్ హస్బెండ్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఏఆర్ శ్రీధర్ దర్శకత్వంలో ప్రణవి మానుకొండ హీరోయిన్ గా మైక్ మూవీస్ బ్యానర్‌పై అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నాడు. ఇటీవలే ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేయగా ఫుల్ ఎంటర్టైన్మెంట్ గా ఈ సినిమా ఉండబోతుంది అని అర్థమవుతుంది. కుక్కతో పెళ్లి అనే సరదా కాన్సెప్ట్ తో ఈ సినిమాని తెరకెక్కించారు. 'స్లమ్ డాగ్ హస్బెండ్' జులై 21న రిలీజ్ కాబోతుంది. దీంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు చిత్రయూనిట్. ఈ ప్రెస్ మీట్ లో ఓ మీడియా ప్రతినిధి బ్రహ్మాజీని ఉద్దేశించి.. మీకు ఇండస్ట్రీలో చాలా కాంటాక్ట్స్ ఉన్నాయి. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఎవరైనా స్టార్ హీరోలను రప్పిస్తున్నారా అని అడిగారు. దీనికి బ్రహ్మాజీ సమాధానమిస్తూ.. నాకు ఇండస్ట్రీలో ఎన్ని కాంటాక్ట్స్ ఉన్నా ప్రతి సారి అడిగితే బాగోదు. సంజయ్ మొదటి సినిమా ఓ పిట్టకథ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి చిరంజీవి గారు వచ్చారు. అప్పుడు ఆయన సినిమా ఈవెంట్స్ కి గెస్ట్ గా వెళ్లట్లేదు. అయినా నేను వెళ్లి అడిగాను. నీ కోసం వస్తే ఇంకో 20 మంది అడుగుతారు అని అన్నారు చిరంజీవి. నేను అయితే వద్దు అన్నయ్య, మీకు ఇబ్బంది ఎందుకు అంటే పర్లేదు నేను వస్తాను, నీ కోసం, మీ అబ్బాయి కోసం వస్తాను అని చెప్పి ఆయనే ఒక ప్లేస్ కూడా చెప్పి ఈవెంట్ అక్కడ చేయండి అని సజెస్ట్ చేశారు. ఆ సినిమా టిజర్ మహేష్ బాబు రిలీజ్ చేశారు. సినిమా ముందు ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. ఇలా అందర్నీ మొదటి సినిమాకే వాడేశాను. ఆ తర్వాత నుంచి వాడి సినిమా కంటెంట్ బట్టే ఉంటుంది. ఈ సినిమాకి ప్రస్తుతం నేనే సెలబ్రిటీ అని అన్నారు.



# పుష్పరాజ్ కోసం రంగంలోకి దిగనున్న 'ఖిలాడీ'?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన 'పుష్ప: ది రైజ్'.. పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ అయ్యింది. మొదటి పార్ట్ కంటే భారీ హిట్ కొట్టాలనే ఉద్దేశంతో, గ్రాండ్ స్కేల్ లో పుష్ప ది రూల్ సినిమాని షూట్ చేస్తున్నాడు సుకుమార్. ఈ మూవీ ఫస్ట్ లుక్ అండ్ ప్రీవ్యూ వీడియో సెన్సేషన్ క్రియేట్ చేసాయి. ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ పుష్ప 2 తెరకెక్కిస్తున్నాడు సుకుమార్. అయితే పుష్ప2 పై పెరిగిన అంచనాలను అందుకోవడానికి భారీగా ప్లాన్స్ వేస్తున్నాడు సుకుమార్. 350 కోట్ల భారీ బడ్జట్ తో ఖర్చుకి వెనుకాడకుండా భారీ స్టార్ క్యాస్టింగ్‌ను ఇన్వాల్వ్ చేయబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఊర్వశీ రౌటేలాతో ఐటెం సాంగ్ ప్లాన్ చేసిన సుకుమార్, లేటెస్ట్ గా ఒక బాలీవుడ్ స్టార్ హీరోని కూడా క్యామియో కోసం సంప్రదించాడట. పుష్ప2లో ఓ అతిథి పాత్ర ఉందని, ఆ పాత్ర నిడివి చాలా తక్కువే అయినా.. సినిమాపై ఎంతో ఇంపాక్ట్ చూపిస్తుందట. అందుకే.. సుకుమార్ ఓ బాలీవుడ్ స్టార్ హీరోని పట్టుకునే పనిలో ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇన్నాళ్లు అతనెవరేనది సస్పెన్స్‌గా మారింది కానీ ఇప్పుడు బన్నీతో స్క్రీన్ షేర్ చేసుకోబోయే ఆ బడా స్టార్ ఎవరో తెలిసిపోయింది అంటూ బాలీవుడ్ మీడియా చెప్తోంది. బాలీవుడ్ వర్గాల ప్రకారం సీనియర్ స్టార్ హీరో, ఖిలాడీ అక్షయ్ కుమార్ పుష్ప 2లో అతిథి పాత్రలో నటిస్తున్నట్టుగా.. ఓ న్యూస్ వైరల్ అవుతోంది. గతంలో పుష్ప సినిమా చూసి సుకుమార్ పై ప్రశంసల వర్షం కురిపించాడు అక్షయ్ కుమార్. ఒకవేళ నిజంగానే సుకుమార్, అక్షయ్ కుమార్‌ను అప్రోచ్ అయితే గెస్ట్ రోల్ చేయడం గ్యారెంటీ. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. మొత్తంగా రోజు రోజుకి పుష్ప 2 పై అంచనాలు పెరుగుతునే ఉన్నాయి.



# అలాగైతేనే ప్రపంచకప్‌లో ఆడతాం..



ఈ ఆసియా కప్‌ను నిర్వహించే హక్కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఉంది. అయితే పాకిస్థాన్‌లో టోర్నీ నిర్వహిస్తే భారత్ పాల్గొనబోదని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఆసియా కప్‌ను తటస్థ వేదికపై నిర్వహించాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)ని బీసీసీఐ కూడా కోరింది. ఈ అభ్యర్థనను అంగీకరించిన ాజజ ఈ ఏడాది ఆసియా కప్‌ను శ్రీలంక, పాకిస్తాన్‌లలో నిర్వహించాలని నిర్ణయించింది. దీని ప్రకారం శ్రీలంకలో భారత్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఇప్పుడు పాక్ క్రికెట్ బోర్డు కూడా అదే విధంగా ఐసీసీని ఒత్తిడి చేయనుంది. 'ఆసియా కప్ కోసం పాకిస్థాన్‌కు రావడానికి టీమిండియా వెనుకాడింది. అలాగే ఆసియా కప్‌ను తటస్థ వేదికలో నిర్వహించేందుకు అంగీకరించాం. ఇప్పుడు భారత్ వంతు వచ్చింది. వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే పాకిస్థాన్ మ్యాచ్‌లను కూడా తటస్థ వేదికల్లోనే నిర్వహించాలి' అని పాకిస్థాన్ క్రీడా మంత్రి ఎహ్సాన్ మజారీ డిమాండ్ చేస్తున్నారు. పాకిస్థాన్‌లో భద్రతాపరమైన సమస్యలను ఉటంకిస్తూ ఆసియా కప్‌ను తటస్థ వేదికపై నిర్వహించాలని బీసీసీఐ ఆసియా క్రికెట్ కౌన్సిల్‌ను కోరింది. ఇప్పుడు ఇదే కారణాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీ ముందుంచబోతోంది. డర్బన్‌లో జరగనున్న ఐసీసీ సమావేశంలో, ఆసియా కప్‌ను తటస్థ వేదికగా నిర్వహించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అంగీకరించినట్లు పీసీబీ చైర్మన్ జకా అష్రఫ్ ప్రస్తావించనున్నారు. అలాగే, ఇదే తరహాలో, పొరుగు దేశాల్లో పాకిస్థాన్ వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లను బీసీసీఐ నిర్వహించాలనే డిమాండ్‌ను పీసీబీ ముందుంచనుంది. వన్డే ప్రపంచకప్ నుంచి వైదొలగితే ఆర్థికంగా నష్టపోతామని చెబుతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. ఇప్పుడు మ్యాచ్‌ను తటస్థ వేదికగా నిర్వహించాలనే డిమాండ్‌ను ముందుకు తీసుకురావాలని నిర్ణయించింది. మరి ఈ విషయంలో ఐసీసీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## యువ క్రికెటర్లకు పెద్దపీట



ముంబయి: చైనాలోని హాంగ్జూ వేదికగా జరిగే ఆసియా క్రీడల్లో యువ క్రికెటర్లకు పెద్దపీట వేయనున్నట్లు మాజీ టీమిండియా బ్యాటర్, విశ్లేషకుడు ఆకాశ్ చోప్రీ చెప్పుకొచ్చాడు. సోమవారం ఓ యూట్యూబ్ ఛానల్ మాట్లాడుతూ.. ఆసియా క్రీడలు జరిగే సందర్భంలోనే భారత్‌లో ఐసిసి వన్డే ప్రపంచకప్ ఉన్న దృష్ట్యా యువ క్రికెటర్లతో కూడిన పురుషుల జట్టును పంపాలని బిసిసిఐ పంపడం ఖాయమని, సీనియర్ ఓపెనర్ శిఖర్ ధావన్‌కు మరోసారి మొండిచెయ్యి దక్కనుందని ఆయన చెప్పుకొచ్చాడు. ఆసియాకప్ పురుషుల జట్టులో కొత్త ముఖాలకు అవకాశం దక్కనుందని, సీనియర్ క్రికెటర్లు, ఓపెనర్లను కాదని బిసిసిఐ సెలెక్షన్ కమిటీ ఈసారి యువ క్రికెటర్లకు పెద్దపీట వేయడం ఖాయమన్నారు. అండర్-19 జట్టు కెప్టెన్ యుశ్ ధుల్ కెప్టెన్‌గా, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ ఓపెనర్లుగా ఎంపిక కానున్నారన్నాడు. ఆ తర్వాత తిలక్ వర్మ, సాయి సుదర్శన్ మిడిలార్డర్ బ్యాటర్స్‌గా ఎంపికవుతారని ఆయన చెప్పుకొచ్చాడు. ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్ ఓపెనర్ల రేసులో ఉన్నారని, ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లి మిడిలార్డర్ బ్యాటర్స్‌గా కొనసాగుతారన్నాడు.

## భారత్ బోణీ


**తొలి టీ20లో బంగ్లాపై గెలుపు**



మీర్పూర్ (బంగ్లాదేశ్) : హర్మన్‌ప్రీత్ కౌర్ (54 నాటౌట్, 35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టింది. స్లో వికెట్‌పై పరుగుల వేట గగనమైన వేళ.. ఛేదనలో నాయకురాలు బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో మెరిసింది. వైస్ కెప్టెన్ స్మృతీ మంధాన (38, 34 బంతుల్లో 5 ఫోర్లు) సైతం రాణించటంతో బంగ్లాదేశ్‌తో తొలి టీ20లో భారత అమ్మాయిలు ఘన విజయం సాధించారు. 115 పరుగుల లక్ష్యాన్ని భారత్ 16.2 ఓవర్లలోనే ఛేదించింది. ఏడు వికెట్ల తేడాతో గెలుపొందిన టీమ్ ఇండియా టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యం దక్కించుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్‌ను భారత బౌలర్లు 114 పరుగులకే కట్టడి చేశారు. పూజ, మిన్నూ, షెఫాలీ వర్మలు తలా ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఎవరూ అంచనాలకు తగినట్టు ఆడలేదు. టాప్ ఆర్డర్‌లో రాణి (22), షబాన (23).. మిడిల్ ఆర్డర్‌లో అక్తర్ (28) చెప్పుకోదగిన ప్రదర్శన చేశారు. 20 ఓవర్లలో బంగ్లాదేశ్ 5 వికెట్ల నష్టానికి 114 పరుగులే చేసింది. ఛేదనలో తొలుత టీమ్ ఇండియా సైతం తడబడినా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఇన్నింగ్స్‌తో పరుగులు సులువుగా వచ్చాయి!. భారత్, బంగ్లాదేశ్ మహిళల రెండో టీ20 మంగళవారం మీర్పూర్‌లోనే జరుగనుంది.

## క్వార్టర్స్‌కు జకోవిచ్, మెద్వదేవ్

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో ఓ సంచలనం నమోదైంది. 5వ సీడ్, గ్రీక్‌కు చెందిన స్టెఫానాస్ సిట్సిపాస్ ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలవ్వగా.. జకోవిచ్, మెద్వదేవ్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో జకోవిచ్ 7-6(8-6), 7-6(8-6), 5-7, 6-4తో 17వ సీడ్ హుర్క్‌రాజ్(పోలండ్)పై చెమటోడ్చి నెగ్గాడు. ఇక మెద్వదేవ్‌కు జాక్‌పాట్ లభించింది. ప్రి క్వార్టర్స్‌లో మెద్వదెవ్ 6-4, 6-2తో రెండు సెట్లు గెలిచిన అనంతరం లెహెక్కా(చెక్ రిపబ్లిక్) గాయం కారణంగా వైదొలిగాడు. దీంతో మెద్వదేవ్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకొచ్చాడు. ఇక సిట్సిపాస్ 6-3, 6-7(4-7), 6-3, 4-6, 4-6తో అన్‌సీడెడ్ క్రిస్టాఫర్(అమెరికా) చేతిలో పోరాడి ఓడాడు. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి ఎలేనా రైబకినా, అమెరికాకు చెందిన కీస్ ప్రవేశించారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో రైబకినా 41పాయింట్ల ఆధిక్యతలో ఉండగా.. ప్రత్యర్థి హడ్డాడ్ మయియా గాయం కారణంగా మ్యాచ్‌నుంచి వైదొలిగింది. 13వ సీడ్‌గా బరిలోకి దిగిన బ్రెజిల్‌కు చెందిన 27ఏళ్ల హడ్డాడ్.. తొలిసెట్ మధ్యలో గాయపడి ఫిజియోను పిలిచి చికిత్స తీసుకున్నా ప్రయోజనం లేకపోయింది. దీంతో మ్యాచ్‌కు 10నిమిషాల విరామం కూడా ప్రకటించారు. ఇక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో అరంగేట్రం చేసిన 16ఏళ్ల ఆండ్రీవా జోరుకు ప్రి క్వార్టర్స్‌లో బ్రేక్ పడింది. రష్యాకు చెందిన ఆండ్రివాస్‌కు ప్రి క్వార్టర్స్‌లో అమెరికాకు చెందిన మడిసన్ కీస్ చేతిలో 36, 76(74), 62తో ఓటమిపాలైంది. దీంతో కీస్ 2015తర్వాత తొలిసారి వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకొచ్చింది. పురుషుల డబుల్స్‌లో రోహన్ బప్పన్న జోడీ మూడోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. సోమవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 6వ సీడ్ రోహన్ బప్పన్నాఎబ్డెన్(ఆస్ట్రేలియా) 75, 63తో బ్రిటన్ జోడీని ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో తొలి సెట్‌ను 7-6(5) తేడాతో చేజిక్కించుకుంది. ఆ తర్వాత ఇవాన్, లతీషా ద్వయం వరుస సెట్లను 3-6, 4-6తో తమ ఖాతాలో వేసుకొని బోపన్న జోడీపై విజయం సాధించింది. అలాగే యుకీ, సాకేత్ జోడీ 4-6, 6-4, 4-6 తేడాతో ఓటమి చవిచూసింది.



## కానీ ఇండియాకు గట్టి పోటీ ఇస్తాం?



ప్రస్తుతం భారత జట్టు వెస్టిండీస్ పర్యటనలో ఉంది అనే విషయం తెలిసిందే. ఇక ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మాట్లలో కూడా సిరీస్ లు ఆడేందుకు సిద్ధమవుతుంది టీమిండియా. ఈ క్రమంలోనే ఇప్పటికే విండీస్ గడ్డపై అడుగు పెట్టిన టీమిండియా.. అక్కడ ప్రాక్టీస్ లో మునిగి తేలుతూ ఉంది అని చెప్పాలి. అయితే మొదట టెస్ట్ ఫార్మాట్ తో ఇక ఈ పర్యటనను ప్రారంభించబోతుంది. అయితే తమ దేశ పర్యటనకు వచ్చిన టీమిండియా పై పూర్తి పైచేయి సాధించాలనే ఆలోచనతో ఉంది వెస్టిండీస్ జట్టు. ఇకపోతే వన్డే టెస్ట్ ఫార్మాట్లకు రోహిత్ శర్మ కెప్టెన్ గా వ్యవహరిస్తూ ఉండగా.. టీ20 ఫార్మాట్లో మాత్రం టీమిండియా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో బరిలోకి దిగబోతుంది అని చెప్పాలి. కాగా ఇక వెస్టిండీస్ టూర్ లో భాగంగా ఐపీఎల్ లో రాణించిన ఎంతో మంది యంగ్ ప్లేయర్స్ కూడా ఛాన్స్ వచ్చింది అని చెప్పాలి. కాగా వెస్టిండీస్ టూర్ లో ఇరు జట్ల ప్రదర్శన ఎలా ఉంటుంది అనే విషయంపై ఇక మాజీ ఆటగాళ్ళు అందరూ స్పందిస్తూ తమ అభిప్రాయాలను రివ్యూల రూపంలో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే వెస్టిండీస్ టీమ్ కి మెంటర్ గా ఉన్న బ్రియాన్ లారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల జరిగిన వరల్డ్ కప్ క్వాలిఫైయర్ మ్యాచ్లో వెస్టిండీస్అర్హత సాధించలేకపోయింది. అయినప్పటికీ వెస్టిండీస్ పర్యటనకు ఇచ్చిన భారతతో జరిగే టెస్ట్ మ్యాచ్లో మా యంగ్ ప్లేయర్లు అత్యుత్తమంగా రాణిస్తారు అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు వెస్టిండీస్ మెంటర్ బ్రియాన్ లారా. బ్రాత్ వైట్ కెప్టెన్సీలో వెస్టిండీస్ భారత్కు గట్టి పోటీ ఇస్తుంది అంటూ చెప్పుకొచ్చాడు. ఇకపోతే మొన్నటికి మొన్న వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్ లో భాగంగా పసికూన జట్ల చేతిలో ఓడిపోయిన వెస్టిండీస్.. చివరికి వరల్డ్ కప్ కోసం అర్హత సాధించలేకపోయింది అన్న విషయం తెలిసిందే.

## ఇషాంత్ శర్మ.. కొత్త అవతారం?



ఇటీవల కాలంలో టీమిండియాలో యంగ్ క్రికెటర్ల హవా పెరిగిపోయింది అన్న విషయం తెలిసిందే. ఇక ఎప్పటికప్పుడు కొత్త ప్రతిభ తెర మీదికి వస్తూనే ఉంది. దేశవాళి క్రికెట్లో అద్భుతమైన ప్రదర్శన చేస్తున్న ఎంతో మంది యంగ్ ప్లేయర్స్ తమ ప్రదర్శనతో భారత సెలక్టర్ల చూపును ఆకర్షిస్తున్నారు. అయితే ఇక ఒక్కసారి ఐపీఎల్ లో ఛాన్స్ దక్కించుకొని మెరుగైన ప్రదర్శన చేశారు అంటే చాలు అతి తక్కువ సమయంలోనే ఆ ప్లేయర్లు అటు భారత జట్టులో కనిపిస్తూ ఉండడం చూస్తూ ఉన్నాం. కాగా ఇలా యువ ఆటగాళ్లకు పెద్ద పీఠ వేస్తున్న బీసీసీఐ సీనియర్లను అసలు పట్టించుకోవట్లేదు. ఈ క్రమంలోనే ఒకప్పుడు టీమిండియా తరపున ఎన్నో ఏళ్లపాటు సేవలు చేసిన సీనియర్ క్రికెటర్లకు ఇక భారత జట్టులో చోటే లేకుండా పోయింది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఎంతోమంది క్రికెటర్లు ఇక జట్టులో స్థానం కోసం ఎదురుచూసి నిరాశలో రిటైర్మెంట్ ప్రకటిస్తూ ఉండడం చూస్తూ ఉన్నాం. ఇక మరి కొంతమంది రిటైర్మెంట్ ప్రకటించకపోయినప్పటికీ అటు వ్యాఖ్యాతలుగా మారిపోయి తమ గాత్రంతో ప్రేక్షకులను అలరించడం మొదలు పెడుతున్నారు. ఇప్పటికే సీనియర్ బ్యాటర్ దినేష్ కార్తిక్ ఇలా వ్యాఖ్యాత అవతారం ఎత్తాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మరో సీనియర్ ప్లేయర్ కూడా వ్యాఖ్యాతగా మారబోతున్నారు. టీమిండియా ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉంది. అయితే వెస్టిండీస్ పర్యటనకు అటు ఇషాంత్ శర్మ కూడా వెళ్లనున్నాడు. అయితే ప్లేయర్ గా కాదు భారత్, వెస్టిండీస్ టెస్ట్ సిరీస్ లో ఇశాంత్ శర్మ కామెంట్రీ బాక్స్ సందడి చేయనున్నారని జియో సినిమా వెల్లడించింది వెస్టిండీస్ పై ఒక్క టెస్టులో 10 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ ఇషాంత్ శర్మ అతను వచ్చే సిరీస్లో కామెంట్రీ చెప్పబోతున్నాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కాగా ఇషాంత్ శర్మ భారత్ తరపున105 టెస్టుల్లో 311 వికెట్లు.. 80 వన్డే మ్యాచ్ లలో 115 వికెట్లు తీసాడు.

## అదరగొట్టిన లక్ష్యసేన్..

**కెనడా ఓపెన్ టైటిల్ కైవసం**



కాల్గరీ: భారత యువ షట్లర్ లక్ష్యసేన్ సంచలనం సృష్టించాడు. కెనడా ఓపెన్ సూపర్-500 టైటిల్‌ను కైవసం చేసుకొని ఈ టైటిల్‌ను చేజిక్కించుకున్న తొలి భారత షట్లర్‌గా రికార్డు నెలకొల్పాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఆల్ ఇంగ్లండ్ చాంపియన్ షి ఫెంగ్(చైనా)ను చిత్తు చేసి విజేతగా నిలిచాడు. తొలి గేమ్ ఆరంభం నుంచే అద్భుతమైన ఆటతో లక్ష్యసేన్ ప్రత్యర్థిని షాక్‌కు గురి చేశాడు. వరుస సెట్లలో జోరు కొనసాగించి 21-18, 22-20తో గెలుపొందాడు. ఈ సీజన్‌లో లక్ష్యసేన్‌కు ఇదే తొలి వరల్డ్ టూర్ టైటిల్. మొత్తమ్మీద రెండో బిడబ్ల్యూఎఫ్ సూపర్ 500 టైటిల్. నిరుడు జనవరిలో లక్ష్యసేన్ ఇండియా ఓపెన్ విజేతగా నిలిచాడు. టైటిల్ గెలిచిన అనంతరం లక్ష్యసేన్ మాట్లాడుతూ.. 'ఈ ఏడాది ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని అనుకున్నా.. కానీ పరిస్థితులు కలిసి రాలేదు. కెనడా ఓపెన్ విజయం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. కొన్ని మ్యాచుల్లో ఎక్కువ శ్రమ పడాల్సి వచ్చింది. పరిస్థితులు కష్టంగా ఉండేవి. అయితే.. సమయానికి తగ్గట్టు ఆడడం అనేది చాలా ముఖ్యం. కెనడా ఓపెన్‌లో అదే చేశాను' అని తెలిపాడు. లక్ష్యసేన్ ప్రస్తుతం 19వ ర్యాంక్‌లో ఉన్నాడు. కెనడా ఓపెన్‌లో టైటిల్ నెగ్గడమే లక్ష్యంగా బరిలోకి దిగిన లక్ష్యసేన్ అంచనాలకు మించి రాణించాడు. సెమీఫైనల్లో 11వ సీడ్ కెంట నిషిమొటో(జపాన్)ను చిత్తు చేసి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నాడు. దాంతో, రెండోసారి బిడబ్ల్యూఎఫ్ సూపర్ణ-500 టైటిల్ ఫైనల్లో అడుగుపెట్టాడు. 44 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ నిషిమొటోపై ఆధిపత్యం చెలాయించాడు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 21-17, 21-14తో గెలుపొందాడు.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM